
వివరాలు మెయిన్‌లో

## నేడు ఎస్‌ఎల్‌బిసి సందర్శనకు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
శుక్రవారం | 20 సెప్టెంబరు, 2024 | పేజీలు : 5

# సెప్టెంబర్ 30 లోపు సిఎంఆర్ వందశాతం పూర్తి చేయాలి

### కలెక్టర్ తేజస్ నందలాల్‌పవార్



**ప్రజాపక్షం/సూర్యాపేటకలెక్టరేట్:** సెప్టెంబర్ 30 కల్లా సిఎంఆర్ వందశాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్‌పవార్ తెలిపారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్‌లోని కలెక్టర్ సమావేశ మందిరంలో సివిల్ సప్లై అధికారులు,డిఆర్‌డివో, డిస్టిక్ కో ఆపరేటీవ్,వ్యవసాయశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 20232024 సంవత్సరానికిగాను రబీ,ఖరీఫ్‌లకు సంబంధించిన సిఎంఆర్ లక్ష్యాలను సెప్టెంబర్ 30 కల్లా వందశాతం పూర్తి చేసే విధంగా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. 20232024 రబీ,ఖరీఫ్ సంబంధించి డీటీలతో మిల్లుల వారీగా సమీక్షించారు. సివిల్ సప్లై డిటీలు వారికి కేటాయించిన మిల్లుల వారీగా ప్రతిరోజు పరిశీలించి త్వరగా అయ్యేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. 20242025 ఖరీఫ్ సీజన్ ముందస్తు ఏర్పాట్లపై తీసుకుంటున్న చర్యలపై కలెక్టర్ సమీక్షించారు. గన్ని బ్యాగుల వివరాలు,ప్యాడీ క్లీనర్స్,క్లస్టర్ వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. రానున్న ఖరీఫ్ సీజన్‌కు 3,70,000 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణకు, జిల్లాలో ధాన్యం కొనుగోలు కొరకు 206 సెంటర్‌లలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ బిఎస్.లత,డిఎస్‌వోడి రాజేశ్వరీ,డిఆర్‌డివో వివి అప్పారావు,డిసివో పద్మ,వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి,ఏసిఎస్‌వో శ్రీనివాసరెడ్డి,డీటీలు నాగలక్ష్మి ,రాజశేఖర్,రామ్‌రెడ్డి,టిఏలు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్



**ప్రజాపక్షం/చింతపల్లి :** మహిళల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ అన్నారు. మండలానికి చెందిన 12 మంది కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు గురువారం చెక్కులను పంపిణీ చేశారు. బాలునాయక్ మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డ వివాహ ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం కల్యాణలక్ష్మిని అందిస్తుందన్నారు. మహిళ సంక్షేమానికి ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు రమాకాంత్‌శర్మ, ఆర్ఐ సునిత, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, మాజీ ఎంపిపి కొండూరి భవానిపవన్‌కుమార్, భాస్కర్, శ్రీను, నర్సింహ్మా, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు రోల్ మోడల్‌గా ఉండాలి

### జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి



**ప్రజాపక్షం/నల్లగొండ :** ప్రధానోపాధ్యాయులు నిబద్ధతతో పని చేయాలని, ఉపాధ్యాయులకు మార్గదర్శకంగా ఉండి విద్యార్థులకు రోల్ మోడల్‌గా ఉండాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. గురువారం జిల్లాలోని సమస్త మండల విద్యాధికారులకు, మండల నోడల్ అధికారులకు, క్లస్టర్ నోడల్ అధికారులకు, ప్రధానోపాధ్యాయులకు, మోడల్ స్కూల్స్ ప్రిన్సిపాల్స్, కెజిబివి ఎస్.ఓలకు చర్లపల్లి డి.వి.ఎం ఒక్కరోజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూపాఠశాల సమయానికంటే ముందే పాఠశాలకు హాజరు కావాలని అదే విధంగా పాఠశాల సమయం పూర్తయిన తరువాత 10, 15 నిమిషాలు పాఠశాలలో వేచి ఉండి విద్యార్థులందరూ వారి వారి ఇండ్లకు బయలుదేరిన తర్వాతనే వెళ్లాలని తెలియజేశారు.అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు అంతా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాల నుంచి ఉన్నవారే గుణాత్మక విద్యను అందించినట్లయితే ఆయా కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి, మండల విద్యాధికారులు , సమగ్ర శిక్షణ కో ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

# ప్రమాదపుటంచున ప్రయాణం ...

**ప్రజాపక్షం/చందంపేట :** నల్లగొండ జిల్లా చందంపేట మండల పరిధిలోని పొగిళ్ల, కంబాలపల్లి, రేకులగడ్డ గ్రామాలకు దేవరకొండ నుండి సుమారు 50 కిలోమీటర్ల ప్రయాణాన్ని ప్రయాణికులు రోజు ప్రమాదపుటంచును చేస్తున్న పరిస్థితి ఆయా గ్రామాలకు వెళ్లాలంటే సమయానికి బస్సులు లేక పోవడంతో ప్రయాణికులు జీపులు, ఆటోలను ఆశ్రయిస్తూ ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని గమ్యానికి చేరుతున్నారు. ఇప్పటికైనా ఆర్టీసి అధికారులు గ్రామాలకు బస్సులు సమయానికి నడిపి ప్రయాణికులను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.



# చండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎవరికి?



### పోటీ పడుతున్న ఆశావాహులు...

### ఈసారి మాకే ఇవ్వాలంటున్న మునుగోడు మండల కాంగ్రెస్ నేతలు

**ప్రజాపక్షం /మునుగోడు :** మునుగోడు నియోజకవర్గ పరిధిలోని చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీలకు పాలక చైర్మన్ పదవుల కోసం అధికార పార్టీ నేతలు పోటీ పడుతున్నారు. మార్కెట్ చైర్మన్ పదవి ఎవరికి వరించునో నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గ పరిధిలో చండూరు మార్కెట్ కమిటీ రిజర్వేషన్ ఈసారి బిసి జనరల్ కావడంతో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పదవి కోసం ఆశావాహులు రోజురోజుకు పెరిగిపోతున్నారు. చండూరు మార్కెట్ కమిటీ పరిధిలో మునుగోడు ,చండూరు,నారాయణపూర్, మండలాలకు చెందిన బిసి నాయకులు చైర్మన్ పదవి కోసం ఆరాటపడుతున్నారు. దీంతో ఎవరికి వారే చైర్మన్ పదవికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ సారి చైర్మన్ పదవిని దక్కించుకునేందుకు మునుగోడు మండలానికి చెందిన కొందరు నాయకులు పావులు కదుపుతూ ఎం ఎల్ఏ చుట్టూ చక్కర్లు కొడుతున్నారు. బిసి జనరల్ మార్కె ట్ కమిటీ చైర్మన్ పదవిని దక్కించుకునేందుకు పలువురు తమదైన శైలిలో పావులు కదుపుతున్నారు. ఎంఎల్ఏను కలిసి తమకే చైర్మన్ పదవి వచ్చేలా ముమ్మర యత్నాలు చేస్తున్నారు. ఎంఎల్ఏను ప్రసన్నం చేసుకునేందుకు పడరాని పాట్లు పడుతున్నట్లు సమాచారం. చండూ రు మార్కె ట్ చైర్మన్‌గా మునుగోడు మండలానికి 2006/2009 వరకు మునుగోడు మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పాల్వాయి రాంరెడ్డి చైర్మన్‌గా కొనసాగారు. అప్పటినుంచి ఇప్పటివరకు చైర్మన్ పదవి మునుగోడుకు కేటాయించలేదు ఈసారైనా చైర్మన్ పదవి మునుగోడు మండలానికి ఇవ్వాలని మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంఎల్ఏని ఒత్తిడి తెస్తున్నట్టు తెలుస్తుంది.



## ముసాయిదా ఓటర్ల జాబితాపై సమావేశం

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ముసాయిదా ఓటర్ల జాబితాపై ఆయా రాజకీయ పార్టీలకు చెందిన అధ్యక్ష, కార్యదర్శులతో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శేషగిరిశర్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే గ్రామపంచాయతీ కార్యదర్శికి దరఖాస్తులు సమర్పించాలన్నారు. స్వీకరించిన అభ్యంతరాలను డీపీవో అధికారి ఈనెల 26న పరిష్కరిస్తారన్నారు. ఈనెల 28న గ్రామపంచాయతీ ఓటర్ల తుది జాబితా ప్రకటిస్తారన్నారు. సమావేశంలో ఆయా పార్టీలకు చెందిన నాయకులు వి.వెంకటేశ్వర్లు, ఎం.రవినాయక్, బంటు వెంకటేశ్వర్లు, పులి విద్యాసాగర్, కె.బసవయ్యగౌడ్, ఎస్‌కె. చాంద్, ఎంపీవో మాతంగి రమేష్ ఉన్నారు.

## రుణమాఫీ వర్తింపచేయాలి



ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌రూరల్: రుణం తీసుకున్న వారందరికి రైతు రుణమాఫీ వర్తింప చేయాలని మండల బిఆర్‌ఎస్ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బిఆర్‌ఎస్ పార్టీ పిలుపు రుణమాఫీ కానీ రైతులు ప్రజాభవన్ ముట్టడికి వెళ్తున్న మండల బిఆర్‌ఎస్ నాయకులను,రైతులను గురువారం పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.ఈ కార్యక్రమంలో నాయకులు,రైతులు అన్నెం కొండారెడ్డి,షేక్ అలీ,నందిరెడ్డి సైదిరెడ్డి,మాద్గుల పరుశరామ్, వీరమల్ల సుందరయ్య,కర్నాటి శ్రీనివాస రెడ్డి, సామల బ్రహ్మారెడ్డి,వెంకటేశ్వర్లు,సైదులు, నాగులు పాల్గొన్నారు.

ప్రజాపక్షం /నార్కట్ పల్లి : ఛలో ప్రజా భవన్ ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో రైతులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చనందున ధర్నాలో పాల్గొంటారని చెరువుగట్టు గ్రామ మాజీ సర్పంచ్ మల్ల బాలకృష్ణను అర్ధరాత్రి రెండు గంటల సమయంలో ముందస్తు అరెస్టు చేసి నార్కట్పల్లి పోలీస్ స్టేషన్‌కు అక్రమంగా తరలించారు. వీరి వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి బిజెపి మండల అధ్యక్షులు కోరివి శంకర్ వివిధ ప్రజా ఉద్యమాల నాయకులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా డిజిటల్ పంటల సర్వే

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: డిజిటల్ పంటల సర్వే పారదర్శకంగా నిర్వహించాలని ఏడీఏ దేవ్ సింగ్ అన్నారు. గురువారం మిర్యాలగూడ రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇందుకు శిక్షణ కార్యక్రమం నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కాన్ఫరెన్స్‌లో ఉన్నతాధికారులు ఈ మేరకు ఆదేశించారన్నారు. రైతు ప్రతి పంట సర్వే నెంబర్, సబ్ డివిజన్ వారీగా సేకరించి ఫోటోగ్రాఫ్ కూడా ఆన్‌లైన్ చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏవో సైదానాయక్, ఏఈవోలు ఉన్నారు.

## ఘనంగా మాజీ ఎంపిపి రేఖ శ్రీధర్‌రెడ్డి జన్మదిన వేడుకలు



ప్రజాపక్షం/కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డిల జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిపి రేఖ శ్రీధర్‌రెడ్డిలు మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో 5వేల మంది విద్యార్థులకు ఐస్ క్రీమ్‌లు అందజేశారు. అనంతరం మన కార్యాలయం మనందరి కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, మిత్రులు, శ్రేయోభిలాషులు ఆమె చేత కేక్ కట్ చేయించారు. పుష్పగుచ్ఛాలు ఇచ్చి, శాలువాలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జ్ఞాపికలు అందజేశారు. దోనియాల విప్పలపల్లి జితేందర్ గ్రామస్తులతో కలిసి ఆమెను గజమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం భోజన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమన్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, మాజీ ఎంపిటిసిలు జగన్, రాణిరాజు, బొడ్డుపల్లి సైదులు, శంకర్‌నాయక్, రామస్వామి, పెద్దిశెట్టి సుధాకర్, బక్కులయ్య, అశ్విన్‌రెడ్డి, అనిల్‌కుమార్‌యాదవ్, మధునాయక్, వెంకన్నగౌడ్, హౌస్ ప్లానర్ షేక్ ఫయాజ్, ఎస్‌కే. పాషా, ఎలిమినేటి సాయి, కొణిదాల వెంకటయ్య, సిద్ధు, యాదగిరి, శ్రీను పాల్గొన్నారు.

## ప్రభుత్వ గురుకులాలలో నాణ్యత కరువు



ప్రజాపక్షం/ హాలియా : ప్రభుత్వ గురుకుల పాఠశాలలో నాణ్యమైన భోజనం, విద్య కరువైందని ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గంధమల్ల ఆనంద్ గౌడ్ అన్నారు. హాలియాలోని నిర్మల పాఠశాలలో నిర్వహిస్తున్న బాలికల గురుకుల పాఠశాలలో గత రెండు రోజుల క్రితం పురుగుల అన్నం వడ్డిస్తున్నారంటూ విద్యార్థులు చేపట్టిన ధర్నాను తెలుసుకున్న ఆయన గురువారం బాలికల గురుకుల పాఠశాలను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గురుకుల పాఠశాలలో నాణ్యత కరువై విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆరోపించారు. పురుగులు పట్టిన బియ్యాన్ని విద్యార్థులకు అందిస్తున్న ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ఈ పాఠశాలలో 40 రోజులుగా ఇంగ్లీష్ టీచర్ లేకుండా ఎందుకు నియమించలేదని అడిగారు. దీంతోపాటు గణితం ఫిజిక్స్ సబ్జెక్టుల కు ఉపాధ్యాయుల కొరత ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సంజయ్ గణతే, ఆకారపు రమేష్, అధికార ప్రతినిధి రాజు, మెండే అనిల్ కుమార్, మదన్మోహన్, హరి, కనకయ్య, చండేశ్వర్, నాగరాజు, ముద్దా నవీన్, గోగు వెంకన్న పాల్గొన్నారు.

## విశ్రాంత పోలీస్ అధికారుల సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరిగా గాలి శ్రీనివాస్



ప్రజాపక్షం/సూర్యాపేట: తెలంగాణ విశ్రాంత పోలీస్ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరిగా సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన గాలి శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లోని ఉప్పల్ ప్రశాంత్ నగర్ కమ్యూనిటీహాల్‌లో నిర్వహించిన 33 జిల్లాల విశ్రాంత పోలీస్ అధికారుల సమావేశంలో ఆయనను ఎన్నుకున్నారు. అలాగే రాష్ట్ర అధ్యక్షులుగా ఎ శ్రీనివాస్ రావు, ఉపాధ్యక్షులుగా అయోధ్య, గౌరవ సలహాదారులుగా రహీంలు ఎన్నికైన వారిలో ఉన్నారు. గాలి శ్రీనివాస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరిగా ఎన్నిక కావడం పట్ల పలువురు విశ్రాంత పోలీస్ అధికారులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్రాంత పోలీస్ అధికారుల సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరిగా ఎన్నుకున్న సంఘం నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సంఘం సంక్షేమానికి, సభ్యుల సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా పని చేస్తానని చెప్పారు.





## రుణమాఫీ చేయడంలో విఫలం

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: రైతులందరికి రుణమాఫీ చేయడంలో ప్రభుత్వం విఫలమైందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వి.వెంకటేశ్వర్లు, మట్టిమనిషి వేనేపల్లి పాండురంగారావులను గురువారం తెల్లవారుజామున పోలీసులు అరెస్ట్ చేసి రూరల్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భేషరతుగా రుణమాఫీ చేయాలని ప్రజాసంఘాలు ప్రజాభవన్ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా తమను అక్రమంగా అరెస్ట్ చేశారని అన్నారు. సీపీఐ, సీపీఎం పార్టీలు ముట్టడికి పిలుపునివ్వలేదని, అయినా అక్రమంగా అరెస్ట్ చేయడం బాధగా లేదని రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ కాకపోవడంతోనే బాధగా ఉందన్నారు.

## చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

ప్రజాపక్షం/తుంగతుర్తి: చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని జూనియర్ సివిల్ జడ్జీ ఫర్హిన్ కౌసర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎపిపి శ్రీలత, బార్ అసోసియేషన్ అధ్యక్షులు తాళ్ళపల్లి సత్యనారాయణ, పాఠశాల ఇన్ చార్జ్ ప్రిన్సిపల్ శోభారాణి, ఎస్ఐ ఏడుకొండలు, న్యాయవాదులు కుమారస్వామి, వెంకటేశ్వర్లు, గుగులోతు రాజారాం నాయక్, రవి కుమార్, నాగరాజు పాల్గొన్నారు.







## తహసీల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ

ప్రజాపక్షం/సూర్యాపేట(పెన్‌పహాడ్): మండల తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలో జరుగుతున్న ఇంటింటి సర్వే ఇన్ చార్జ్ తహసీల్దార్ లాలును వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఓటరు జాబిత సవరణ, మరణించిన వారి పేర్ల తొలగింపు, మార్పులు, చేర్పులపై చర్చించారు. మండలంలో ఇప్పటి వరకు 116 మంది మరణించిన వారిని గుర్తించి పంచాయతీ కార్యదర్శి ఇచ్చిన రిపోర్టు ప్రకారం వారి ఓట్లను తొలగించామని తహసీల్దార్ లాలు తెలిపారు. ధరణి పెండింగ్ ధరఖాస్తుల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది వివరాలు, హాజరు పట్టికను పరిశీలించారు. ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా సేవలు అందించాలని కోరారు. ఆయన వెంట ఎఆర్ఐ అజీజ్ ఉన్నిసా, సిబ్బంది ఉన్నారు.

## అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలని కోరుతూ రాస్తారోకో



ప్రజాపక్షం/తిరుమలగిరి: తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో రహదారిపై అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలని కోరుతూ గురువారం గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌కు, ఆర్ అండ్ బి అధికారులకు అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలని పలుమార్లు విన్నవించిన ఫలితం లేదన్నారు. అండర్‌పాస్ నిర్మాణం కోసం తాము పార్టీలకు అతీతంగా పోరాడుతామన్నారు. అండర్ పాస్ లేకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని చెప్పారు. రాస్తారోకోతో రెండు గంటల పాటు వలిగొండ తొర్రూర్ రహదారిపై ట్రాఫిక్ అంతరాయం కలిగింది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

## కమ్యూనిస్టులే తెలంగాణ సాయుధ పోరాట వారసులు



ప్రజాపక్షం/మోతె: కమ్యూనిస్టులే తెలంగాణ సాయుధ పోరాట వారసులని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి అన్నారు. భూమి, భుక్తి, వెట్టిచాకిరీ విముక్తి కోసం సాగిన వీర తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పార్టీ శ్రేణులు పోరాటాలు నిర్వహించాలన్నారు. గురువారం మండలంలోని రాఘవపురంలో కొమిరిపెల్లి లింగయ్య జ్ఞాపకార్థం ప్రజానాట్య మండలి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన శౌర్యయాత్రలో తెలంగాణ అమరవీరుల కుటుంబ సభ్యులు, తెలంగాణ సాయుధ పోరాట యోధులను సన్మానించారు. సైదులు, గోపాల్, లింగయ్య, వెంకటేశ్వర్లు, శ్రీను, సాయి కుమార్ పాల్గొన్నారు.

## మండల స్థాయి క్రీడా పోటీలు

ప్రజాపక్షం/మోతె: ఈనెల 21న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండలంలోని మామిళ్ళగూడెం ఉన్నత పాఠశాలలో మండల స్థాయి క్రీడోత్సవాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా మండల విద్యాశాఖ అధికారి గోపాల్ రావు తెలిపారు. గురువారం నిర్వహించిన మండల వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బాలురు, బాలికలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఉన్నత పాఠశాల నుండి అండర్ 14, 15ల బాలబాలికలు పోటీల్లో పాల్గొనే విధంగా ప్రధానోపాధ్యాయులు చొరవ తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో వ్యాయామ ఉపాధ్యాయులు కోటి నాగేశ్వర్ రావు, మహేశ్వరీ, నాగమణి, రేణుక పాల్గొన్నారు.



## ఐదుగ్యారంటీలను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఐదుగ్యారెంటీ పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కౌన్సిలర్ చిలకబత్తిని సౌజన్య కోరారు.గురువారం మున్సిపాలిటి పరిధిలోని 8వ వార్డులో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు మహాలక్ష్మీ పథకంలో భాగంగా రూ.500 గ్యాస్ సిలిండర్ గ్యారెంటీ సబ్సీడి పత్రాలను ఆమె లబ్ధిదారులకు అందచేసి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పోతుల జ్ఞానయ్య, గొట్టెముక్కల రాములు, జయరాజు,బండి భాస్కర్,వార్డు అధికారి లక్ష్మీ , ఆర్‌పి శ్రీదేవి, ఆశాకార్యకర్త సావిత్రి పాల్గొన్నారు.

## నారాయణరెడ్డికి పలువురు నివాళులు



**ప్రజాపక్షం /మునుగోడు :** మండలంలోని సింగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కట్టుముల నారాయణరెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం జరిగిన దశదిశకర్మలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు నారాయణరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పున్న కైలాస నేత, మునుగోడు మండల మాజీ ఎంపిపి కర్నాటి స్వామి యాదవ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భీమనపల్లి సైదులు పాల్గొన్నారు.

## సాయికుమార్‌గౌడ్‌కు సన్మానం



**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండలంలోని బోగారం గ్రామానికి చెందిన భజరంగ్ యూత్ నిర్వహించిన వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా డీజే సౌండ్ బాక్స్‌లు దాతగా అందించిన కూనూరు సాయికుమార్ గౌడ్‌ను ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం నిర్వహించిన లడ్డూ వేలం పాటలో గ్రామానికి చెందిన చిరగోని ఉష బిట్టు దంపతులు రూ.33,216కు దక్కించుకున్నారు. కార్యక్రమంలో కనుకు రాము, భోగ అనిల్, గిరి, శివ, సాయి, నాని, గణేష్, ఉమేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### స్వామివారి లడ్డును దక్కించుకున్న సిందం లింగయ్య



**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండల కేంద్రంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద లడ్డు వేలం పాటలో బీజేపీ సీనియర్ నాయకుడు సిందం లింగయ్య లక్ష్మీ బాయి దంపతులు రూ.91116కు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మోటి లక్ష్మణ్, క్రాంతికుమార్, మోటె మల్లేష్, గౌరిగి నరసింహా, బండా లింగస్వామి, మిర్యాల మల్లేష్, బీరప్ప, ఎర్ర అంజయ్య, జమ్మి నరేష్ పాల్గొన్నారు.

# చేతిపంపులకు మరమ్మతులు చేపట్టాలి



**ప్రజాపక్షం/ వేములపల్లి:** మండలంలో శిథిలమైన చేతిపంపులకు మరమ్మతులు నిర్వహించి త్రాగునీటి అవసరాలకు నీరు అందించాలని మాజీ వైస్ ఎంపిపి పాదూరు గోవర్ధన శశిధర్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో పనిచేయని చేతిపంపులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ మండలంలో సుమారు 290 కి పైగా చేతిపంపులు ఉన్నాయని, వాటిలో సుమారు 100 చేతిపంపులు మాత్రమే పనిచేస్తున్నాయన్నారు. చేతిపంపులు అందుబాటులో లేకపోవడం వల్ల గ్రామాల్లో త్రాగునీరు, గృహ అవసరాలకు నీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. గతంలో చేతిపంపులు అందుబాటులో ఉండటం వల్ల విద్యుత్ సరఫరా లేకున్న ఎల్లవేళలా నీరు అందేదన్నారు. ప్రస్తుతం మిషన్ భగీరథ నీటి సరఫరా వస్తుందన్న నేపంతో చేతిపంపులను మరమ్మత్తులు చేయకుండా నిర్లక్ష్యంగా వదిలేశారన్నారు. మిషన్ భగీరథ, విద్యుత్ మోటార్ల ద్వారా వచ్చే నీటిపై ఆధారపడినట్లయితే నీటి సమస్య నెలకుంటుందన్నారు. వెంటనే ప్రభుత్వం మండల పరిషత్ ద్వారా చేతిపంపుల మరమ్మత్తులకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. మండలంలోని చేతిపంపుల నిర్వహణకు, మరమ్మత్తులకు గతంలో ఉన్న సిబ్బందిని తిరిగి కొనసాగించాలన్నారు. యుద్ధ ప్రాతిపదికన మండలంలోని అన్ని గ్రామాల్లో శిథిలమైన చేతిపంపులను పునరుద్ధరించేందుకు సిబ్బందిని ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ప్రాజెక్టులు నిండుగా ఉన్నా.. ఎండమావుల్లా చెరువులు దర్శనం



**ప్రజాపక్షం /నార్కట్ పల్లి :** గత కురిసిన వర్షాల కారణంగా నీటి ప్రవాహం పెరిగి ప్రాజెక్టులు నిండుకుండలా కనిపించిన సాగు నీటికి నోచుకోని దౌర్భాగ్యం నల్లగొండ జిల్లాకు పట్టిందని నకిరేకల్ మాజీ ఎంఎల్ఏ చిరుమర్తి లింగయ్య అన్నారు. గురువారం స్థానిక నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరుసగా కురిసిన వర్షాభావంతో ప్రాజెక్టులు నిండగా జిల్లాలోని నాగార్జున సాగర్ నుంచి గేట్ల ఎత్తడంతో వందల క్యూసెక్కుల నీరు సముద్రంలోకి వృధాగా చేరుతున్నాయే గాని,ఆయకట్టుకు నీరు ఇవ్వలేకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమని ఆయన దుయ్యబట్టారు. ఏఎంఆర్‌పిలోని మోటారు గత అక్టోబర్‌లో చెడిపోయిన ఇప్పటివరకు మరమ్మత్తులు చేయకపోవడం రైతాంగంపై వారి నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. నిత్యం ఈ డిస్ట్రిబ్యూటర్ల కింద రైతులు రోడ్లెక్కుతున్న ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని, అంతేకాకుండా మాడుగుల పల్లి,తిప్పర్తి మండలంలోని రైతులు నీళ్ల కోసం వేయికళ్లతో ఎదురుచూస్తున్నారని వారి ఆవేదన అర్థం చేసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు యానాలా అశోక్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండలం,పట్టణ అధ్యక్షులు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, దోసపాటి విష్ణు, చెరువుగట్టు మాజీ సర్పంచు మల్గా బాలకృష్ణ, చిన్న నారాయణపురం మాజీ సర్పంచ్ కొత్త నరసింహా, మాజీ ఎంపీటీసీ చిరుమర్తి యాదయ్య,పార్టీ నాయకులు బొక్క భూపాలరెడ్డి, శ్యామసుందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీపై తీవ్రవ్యాఖ్యలు సరికాదు

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** రాహుల్‌గాంధీపై తీవ్రవ్యాఖ్యలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని టిపిసిసి రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఎం.డి అజీజ్‌పాషా గురువారం ఒక ప్రకటనలో కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యం, రాజ్యాంగం మీద విలువలు లేకుండా అవలంభిస్తున్నారని,కొంతమంది బిజెపి మంత్రులు, ఎమ్మెల్యేలు తీవ్రవాదులు మాదిరిగా మారుతున్నారని వారిపై ప్రధాని మోదీ ఎందుకు తీసుకోవడం లేదన్నారు. జమ్మూకాశ్మీర్‌లో బిజెపి,మహారాష్ట్రలో శివసేన తుడ్చుకుపెట్టుకపోతుందన్నారు.హర్యానాలో కాంగ్రెస్ అధికారంలోకి రాబోతుందని ఆ భయంతోనే రాహుల్‌గాంధీపై మాటల దాడి చేస్తున్నారన్నారు. గాంధీ కుటుంబ త్యాగాల కుటుంబమని, ప్రతిపక్ష నాయకుడి మీద మాట దాడి జరుగుతుంటే మోదీ,అమిత్‌షా ఎందుకు మాట్లాటం లేదని తక్షణమై వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# రాజాలుబాయికి నేషనల్ ఎక్సలెన్స్ బెస్ట్ అవార్డు



**ప్రజాపక్షం/ రామన్నపేట:** ఎస్సీ బాలికల వసతిగృహం, షెడ్యూల్ కులాల అభివృద్ధి సంక్షేమ అధికారి డి.రాజాలుబాయికి నేషనల్ ఎక్స్‌లెన్స్ బెస్ట్ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ అవార్డును గురువారం హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ చేతుల మీదుగా హైద్రాబాద్‌లోని ఆర్టీసీ క్రాస్ రోడ్డులో గల తన నివాసంలో అవార్డు షీల్డ్, ప్రశంసపత్రాన్ని అందచేశారు. మాతృభాష తెలుగు సాహిత్యం,సాంస్కృతి సామాజిక విభిన్న రంగాల్లో ప్రతిభావంతులను ప్రోత్సహించి వారి సేవలకు గాను భావితరాలకు తెలిసేలా పురస్కారాలు అందించారు. ఈ సందర్భంగా రాజాలు మాట్లాడుతూ వసతిగృహ బాలికలకు విద్యావ్యవస్థను మరింత పారదర్శకంగా అందించడంలో మరింతగా కృషి చేస్తానన్నారు. ఈ అవార్డు రావడం నాకు ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. మరింత బాధ్యతను పెంచిందన్నారు. ఈసందర్భంగా రాజాలును పలువురు గిరిజన సంఘం నాయకులు, ఉద్యోగ సంఘాల నాయకులు సన్మానించి అభినందించారు.



## భక్తి శ్రద్ధలతో వినాయక నిమజ్జనం

**ప్రజాపక్షం/చింతపల్లి :** మండల పరిధిలోని ఘడియగౌరారం గ్రామంలో అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ ఉజ్జిని హేమలత నరేందర్‌రావు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రులు ఘనంగా పూజలు అందుకున్న విఘ్నేశ్వరుడి నిమర్జనం భక్తిశ్రద్ధలతో, ఆటపాటలతో ఘనంగా కొనసాగింది. నరేందర్‌రావు మాట్లాడుతూ ప్రజలు కుల మతాలకు అతీతంగా ఉత్సాహపూరిత వాతావరణంలో పండుగలు నిర్వహించుకొవాలన్నారు. ఈ కార్యక్రమంలో కంబాలపల్లి స్వాతి యాదయ్య, ఆదిరాల కృష్ణయ్య, సైదులు, నరేష్, ప్రభాకర్, చిన్నపెద్దయ్య, శేఖర్, అభి, శివకృష్ణ, కొండల్‌యాదవ్, యాదగిరి, యాదయ్య, మహేందర్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి జాతీయస్థాయి మిక్స్‌డ్ మార్షల్ ఆర్ట్స్ పోటీలు



**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్ :** ఈ నెల 20 నుండి జరగబోయే జాతీయస్థాయి మిక్స్‌డ్ మార్షల్ ఆర్ట్స్ పోటీలకు తెలంగాణ నుంచి 30 మంది క్రీడాకారులు పాల్గొననున్నారని జిల్లా మిక్స్‌డ్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ సభ్యులు కోచ్ షబ్బీరుద్దీన్ పేర్కొన్నారు. గురువారం నల్లగొండలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మిక్స్‌డ్ మార్చల్ ఆర్ట్స్ అసోసియేషన్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించే ఈ క్రీడల్లో జిల్లాకు చెందిన షేక్ అబ్దుల్ రెహమాన్ ఎంపికయ్యారని, రెహమాన్ ఎన్నిక కావడంతో అయన హర్షం వ్యక్తం చేశారు. అబ్దుల్ రెహ్మాన్ మిక్స్‌డ్ మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో ఎన్నో అవార్డ్స్ గెలుచుకున్నాడని,ఇప్పుడు అదే విధంగా నేషనల్ గోల్డ్ మెడల్ సాధించాలని జిల్లా పేరు ప్రఖ్యాతలను తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మిక్స్‌డ్ మార్షల్‌ఆర్ట్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## దోమ వ్యాధులపై సదస్సు



**ప్రజాపక్షం /నార్కట్ పల్లి :** పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే జూనియర్ కళాశాలలో కీటకాలతో కలిగే వ్యాధులపై విద్యార్థులకు అవగాహన సదస్సును స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన ఈ సదస్సు కు ముఖ్య అతిథిగా జిల్లా మలేరియా అధికారి ఆర్ దుర్గయ్య విచ్చేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి సి ఎచ్ రాములు, కళాశాల ప్రిన్సిపాల్ మదనచారీ, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## విరాళాల సేకరణ




**ప్రజాపక్షం /నల్లగొండ టౌన్:** తెలంగాణ నిరుద్యోగ కళాకారుల సంఘం రాష్ట్ర కమిటి పిలుపు మేరకు ఖమ్మం జిల్లా వరద బాధితుల కోసం విరాళాల సేకరణ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల విరాళాల సేకరణ కార్యక్రమంలో భాగంగా గురువారం నల్లగొండ జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షులు పందిరి సైదులు ఆధ్వర్యంలో విరాళాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో కళాకారులు మేదరి కిరణ్ కుమార్ , కోడి రాములు, వనం లింగయ్య, మల్ల యాదయ్య, రెముడాల శ్రీనివాస్, కంచి శ్రీనివాస్ , పనికార రమేష్ పాల్గొన్నారు.



## ఓటరు లిస్టు పరిశీలన

**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** 2వ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా మండల స్థాయిలో అన్ని రాజకీయ పార్టీలతో ఎంపీడీవో శంకరయ్య అధ్యక్షతన డ్రాఫ్టడ్ ఓటర్ లిస్ట్ పైన ఉన్న అభ్యంతరాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో ప్రేమలత, సూపర్‌రింటెండెంట్ మరియు వివిధ మండల స్థాయి రాజకీయ పార్టీల అధ్యక్షులు, కార్యదర్శులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### ఓటర్ లిస్ట్ సవరణ పై సమీక్ష సమావేశం

**ప్రజాపక్షం/తుర్కపల్లి:** మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం స్థానిక సంస్థల ఎన్నికలపై వార్డుల వారీగా ఓటర్ లిస్ట్ సవరణ కొరకు మండల అఖిలపక్ష నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీ బాయి అఖిలపక్ష నాయకులతో సలహాలు, సూచనలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి సిలివేరు దుర్గయ్య, సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్, మాజీ ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, అఖిలపక్ష నాయకులు ఎరుకల వెంకటేష్ గౌడ్, నిఖిల్ గౌడ్ పాల్గొన్నారు.

### ఓటర్ జాబితాపై నాయకులతో సమావేశం

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** గ్రామ పంచాయతీ ఎన్నికలు 2024 సంబంధించిన ముసాయిదా ఓటర్ల జాబితా పై భువనగిరిలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. ప్రకటించిన ఓటర్ల జాబితా పై అభ్యంతరాలు, మార్పులు, చేర్పులు తొలగింపులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎంపీడీవో ఎంపీవో పాల్గొన్నారు.

### కుటుంబ సమేత ఓట్లు ఓటర్ లిస్టులో ఒకే వార్డులో ఉండాలి

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** అన్ని వార్డులలో ఉన్న ఓటర్లను అదే వార్డులో కుటుంబ సమేతంగా ఉండేటట్లు వార్డులు విభజిస్తూ ఓటరు లిస్టులలో తప్పులు ఏమైనా ఉంటే లిఖిత పూర్వకంగా స్వీకరించి మార్పులు చేయుటకు మండలంలోని అన్ని రాజకీయ పార్టీలు సూచనలు చేసినట్లు మండల అభివృద్ధి అధికారి ఆర్.భాస్కర్ తెలిపారు. ఈ సమావేశానికి అన్ని రాజకీయ పార్టీల మండల అధ్యక్షులు వారి ప్రతినిధులు హాజరయ్యారు.

### పకడ్బందీగా గ్రామ పంచాయితీ వార్డుల ఓటర్ల జాబితా

**ప్రజాపక్షం/చండూరు:** గ్రామ పంచాయితీల ఓటర్ల జాబితాను ఎలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బందిగా రూపొందించాలని ఎంపిడిఓ మాధవరెడ్డి అన్నారు. గురువారం చండూరు ఎంపిడిఓ కార్యాలయంలో మండలంలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. మండలంలోని గ్రామాల వారిగా వార్డుల వారిగా ఓటర్ల జాబితాను ప్రచురించడం జరిగిందని ఇట్టి ఓటరు జాబితాపై ఎలాంటి అభ్యంతరాలు ఉన్న సెప్టెంబర్ 21 లోపు ఆయా గ్రామ పంచాయితీ కార్యదర్శులకు గాని లేదా మండల పరిషత్ కార్యాలయంలో గాని అభ్యతరాలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షుడు కొరిమి ఓంకారం , సిపిఐ మండల కార్యదర్శి నల్పరాజు సతీష్ కుమార్, పల్లె యాదయ్య, బిజెపి మండల అధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులు , అబ్బనబోయిన అంజయ్య పాల్గొన్నారు.



## నేడు నల్గొండ జిల్లా పెండింగ్ ప్రాజెక్టులపై
# డిప్యూటీ సీఎం, మంత్రుల సమీక్ష



**ప్రజాపక్షం/దేవరకొండ:** నేడు దేవరకొండ నియోజకవర్గంలోని ఉమ్మడి నల్గొండ జిల్లాలో అతిపెద్ద ప్రాజెక్టు అయినటువంటి ఎస్ఎల్‌బిసి, నక్కలగండి, శ్రీశైల సొరంగంతో పాటు జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టుల పురోగతి, త్వరితగతిన పూర్తి చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, నల్గొండ పార్లమెంట్ సభ్యులు రఘువీర్‌రెడ్డిల బృందం అధికారులతో కలిసి ఎస్ఎల్‌బిసి టన్నెల్ మన్నెవారిపల్లి వద్ద సమీక్షా సమావేశం నిర్వహించనున్నారని దేవరకొండ ఎంఎల్‌ఎ నేనావత్ బాలునాయక్ గురువారం విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సమావేశంలో ముఖ్యంగా డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు, ఎస్ఎల్‌బిసి ప్రాజెక్టుల పూర్తిపై చర్చ జరగనున్నదని కరువు కాటకాల నుండి దేవరకొండ నియోజకవర్గానికి శాశ్వత విముక్తి కల్పించడానికి ఎంఎల్‌ఎ బాలు నాయక్ ప్రజా ప్రభుత్వం పెదన్న పాత్ర తో ముందుకు వెలుతుందని తెలిపారు.

**ప్రజాపక్షం/చందంపేట:** నల్గొండ జిల్లా చందంపేట మండలంలో నేడు ఉమ్మడి నల్గొండ జిల్లా పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలన్న కాంగ్రెస్ నినాదంతో ఎస్ఎల్‌బిసి టన్నెల్ పురోగతి మరియు త్వరగా పూర్తి చేయాలన్న ఉద్దేశ్యంతో నేడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, శాసన మండలి చైర్మన్ గుత్తాసుఖేందర్‌రెడ్డి, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఆర్ అండ్‌బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, నల్గొండ పార్లమెంట్ సభ్యులు రఘువీర్‌రెడ్డి, జిల్లా ఎంఎల్‌ఏలు అధికారులతో కలిసి ఎస్ఎల్‌బిసి టన్నెల్ మన్నెవారిపల్లి వద్ద సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ తెలిపారు.

## ఆరోగ్య మిత్రలను డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్‌గా గుర్తించాలి

**ప్రజాపక్షం/భువనగిరి:** ఆరోగ్య మిత్రలను డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్‌గా గుర్తించాలని, జిఓ 60 ప్రకారం కనీస వేతనం ఇవ్వాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆరోగ్య మిత్రల సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్ర వ్యాపితంగా చేపట్టిన సమ్మెలో భాగంగా మొదటి రోజు గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ ముందు జిల్లా ఆరోగ్య మిత్రలు సమ్మె శిబిరంలో నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం మాట్లాడుతూ 2007 సంవత్సరం నుండి నేటికి గత 17 సంవత్సరాలుగా ఆరోగ్య మిత్రలు ఆరోగ్య శ్రీ సేవలు ప్రజలకు అందిస్తూ సేవలు చేస్తున్నారనీ చెప్పారు. ఈ సమ్మె



కార్యక్రమంలో ఆరోగ్య మిత్రల యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మీసాల మహేష్, మొగులుగానీ కాటమయ్య, కోశాధికారి సబిత, యూనియన్ జిల్లా నాయకులు మహేందర్, బాలయ్య, సుమ, ఇందిరమ్మ, జ్యోతి, శ్రీను, జ్యోతి, శారద, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## అత్తారింట్లో విషాదం .... అల్లుడు ఇంట్లో దొంగతనం

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్(మేళ్లచెర్వు:** గుర్తు తెలియని ముసుగు దొంగలు ఇంట్లోకి ప్రవేశించి ఇంట్లో నిద్రిస్తున్న వారి మెడపై కత్తి పెట్టి బీరువాలో ఉన్న నగదు, బంగారం ఎత్తుకెళ్లిన సంఘటన బుధవారం రాత్రి సూర్యాపేట జిల్లా మేళ్లచెర్వు మండలంలోని వెల్లటూరు కాలనీలో చోటుచేసుకుంది. బాధితులు,స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వెల్లటూరు కాలనీలో నివాసం ఉంటున్న తమ్మిశెట్టి వెంకయ్య ఇటుకల బట్టి వ్యాపారం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. బుధవారం తన భార్య తండ్రి అయిన మామ చనిపోవడంతో కోదాడకు వెళ్లాడు. అలాగు తాత చనిపోయాడు అని విషయం తెలుసుకున్న హైదరాబాద్‌లో నివాసం ఉంటున్న ఇద్దరు అమ్మాయిలు కూడా కోదాడకు వచ్చారు. అక్కడ అంత్యక్రియలు కాకపోవడం ఆ రాత్రి అక్కడ ఉండేందుకు సరైన వసతులు లేకపోవడంతో రాత్రి ఇంటి వెళ్లి గురువారం ఉదయ కోదాడ వద్దామని మేళ్లచెర్వు లోని వెల్లటూరు కాలనీలోని తన ఇంటికి రాత్రి ఒంటి గంటకు వెళ్లాడు.గురవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో తలుపులు కొట్టడంతో తలుపులు తీయగా 5 గురు దొంగలు కత్తులతో మాస్కులు ధరించి తమ పీకలపై కత్తులు పెట్టి ఇంట్లో క్యాష్ ఉందని దానిని ఇస్తే వదిలేస్తామని లేదంటే చంపేస్తామని బెదిరించారని తెలిపారు. తాను పేదవాడినని తన వద్ద డబ్బు లేదని ఎంత బతిమిలాడిన వినలేదని ఇంట్లో బట్టు,ఫ్రిజ్ ఇంటిని మొత్తం సోదాచేసి బీరువా తాళాలు తీసుకుని బీరువాలోని బంగారం, సుమారు రూ.50వేల నగదు, తమ మెడలోని గొలుసులు, దిద్దులు,ఇతరత్రా సుమారు ఐదున్నర తులాల వెండి దోచుకుని తెల్లవారుజామున 4 గంటల సమయంలో వెళ్లిపోయారని చెప్పారు. వెళ్లే సమయంలో తమ సెల్ ఫోన్లను తీసుకుని దూరంగా పడేశారని, ఈ విషయాన్ని మేళ్లచెర్వు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. అత్తారింట్లో విషాదం అల్లుడు ఇంట్లో దొంగలు భీభత్సం చేయడంతో గ్రామంలో ఈ విషయంపై చర్చించుకుంటున్నారు.

### దొంగతనం జరిగిన ఇంటిని పరిశీలించిన జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్

ఈ దొంగతనం జరిగిన ఇంటిని సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ పరిశీలించారు.బాధితుల నుంచి జరిగిన విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. దొంగలను పట్టుకునేందుకు ప్రత్యేక టీమ్స్,డాగ్ స్క్వాడ్స్ తో 7 బృందాలను ఏర్పాటు చేసి కేసు దర్యాప్తు చేపట్టామని తెలిపారు. త్వరలో నిందితులను పట్టుకుంటామన్నారు. ఎస్పీ వెంట ఏఎస్పీ నాగేశ్వరరావు, డియస్పీ శ్రీధర్‌రెడ్డి,సిఐ రజితరెడ్డి,మేళ్లచెర్వు ఎస్ఐ పరమేష్ ఉన్నారు.



## మీలాద్ ఉన్ నబి వేడుకలు

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** భువనగిరి పట్టణంలోని స్థానిక జలీల్ పుర మసీద్ కమిటీ ఆధ్వర్యంలో మహమ్మద్ ప్రవక్త జన్మదిన ప్రసంగించుకుని మిలాద్ ఉన్ నబి సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ జలీల్ పుర మజీద్ నుండి ప్రారంభమై సమద్ చౌరస్తా కుమ్మరివాడ నల్గొండ రోడ్డు మీదుగా మతపరమైన గీతాలపన మరియు జెండాలతో జలీల్ పురా మసీదు వరకూ కొనసాగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త ప్రపంచ మానవులకి శాంతి సందేశానిచ్చారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షుడు ఇక్బాల్ చౌదరి, కృపాలక సంఘం చైర్మన్ పోతాంశెట్టి వెంకటేష్, ప్రమోద్ కుమార్ భరే జహంగీర్, కాజాం అహ్మద్, గప్పర్ చౌదరి, ముస్తఫా ఖాద్రి పాల్గొన్నారు.

## బీర్ల ఫౌండేషన్ చేయూత

**ప్రజాపక్షం/మోటకొండూర్:** మోటకొండూరు మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో(హాస్టల్) విద్యార్థులకు బీర్ల ఫౌండేషన్ ఛైర్మన్, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



సహకారంతో ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తండ పాండురంగం గౌడ్, మాజీ జడ్పిటిసి గంగాపురం మల్లేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు భూమండ్ల శ్రీనివాస్‌ల చేతుల మీదుగా 50 పరుపులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బాల్ద రామకృష్ణ, కురుమ సంఘం అధ్యక్షులు బాల్ద సిద్ధులు, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు భూమండ్ల అశోక్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంగు శేఖర్, ఆలేరు అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బుగ్గ మహేష్ పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** పోచంపల్లి కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ దేవరకొండ శాఖలో ఏటీఎం సెక్యూరిటీ గార్డుగా పనిచేసిన గడ్డం యాదయ్య ఇటీవలే అనా



రోగ్యంతో మృతి చెందారు. అర్బన్ బ్యాంక్ చైర్మన్ వైస్ చైర్మన్ సీఈవో పాలకవర్గ సభ్యులు అన్ని శాఖల మేనేజర్లు సిబ్బంది కలిసి 77 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ మృతుడి బాధిత కుటుంబానికి పోచంపల్లి ప్రధాన కార్యాలయంలో గురువారం బాధిత కుటుంబానికి ఫిక్స్ డ్ డిపాజిట్ బాండ్ అందించి పరామర్శించి ధైర్యం చెప్పి మానవత్వాన్ని చాటుకున్నారు. బ్యాంక్ వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్, సీత శ్రీనివాస్, డైరెక్టర్ శాఖ మేనేజర్లు ఆయన వెంట ఉన్నారు.

## బోరు వేయించిన ఎంఎల్ఏ

**ప్రజాపక్షం/గుండాల:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని రామ సముద్రం చెరువు వద్ద గురువారం నూతన బోరును, రెండు బోర్లకు ప్రెస్సింగ్‌ను



ప్రభుత్వ విప్, ఆలేరు ఎంఎల్ఏ బీర్ల అయిలయ్య కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలలోని అన్ని గ్రామాలలో తాగు నీటి సమస్య లేకుండా ప్రభుత్వ పరంగ ప్రత్యేక అన్ని రకాల చర్యలు చేపడతామని తెలిపారు. ఈకార్యక్ర మంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సంజీవరెడ్డి, ఉపేందర్‌రెడ్డి, రాంరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఆనంద్, వెంకన్న, దశరథ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## చెక్కులు అందజేత

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** భువనగిరి మండలంలోని హన్మాపురం గ్రామానికి చెందిన కమ్మ ఉమ పేరున రూ.2,50,000 చెక్కు, కమ్మ ఉమ తండ్రి మాటూరి నర్సింహా పేరున రూ.1,25,000 చెక్కులను భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి భువనగిరి క్యాంప్ ఆఫీస్‌లో గ్రామశాఖ అధ్యక్షుడు తుమ్మేటి వెంకటేష్ యాదవ్‌కి అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిక్కుల వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ నాయకులు మోర లింగారెడ్డి, బిచ్చాల మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

## పుస్తకాలు బహుకరణ

**ప్రజాపక్షం/వలిగొండ** : వలిగొండ మండలం కేర్చిపల్లీ గ్రామ గణేష్ యూత్ ఆధ్వర్యంలో గురువారం వలిగొండ మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయానికి రూ.10000 విలువగల పుస్తకాలను గ్రంథాలయ ఇన్చార్జి పిట్టల అంజనేయులుకు అందచేశారు. ఈ కార్యక్రమంలో గణేష్ యూత్ అధ్యక్షులు చిన్నం వెంకటేష్, సభ్యులు కొల అశోక్, జువ్వగాని కృష్ణ, కొల మల్లేష్, జువ్వగాని రవి, కల్కూరి శ్రీకాంత్, గుణగంటి సాయి తదితరులు పాల్గొన్నారు.

## అన్న ప్రసాద వితరణ

**ప్రజాపక్షం/తుర్కపల్లి:** మండలంలోని పల్లెపహాడ్, మోతీరాం తండా, మద్రికుంట తండా గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద పల్లెపహాడ్ మాజీ సర్పంచ్ సోక్కుల మోహన్ రెడ్డి సహకారంతో అన్న ప్రసాద వితరణ(అన్నదాన) కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మూడు గ్రామాల్లో గణపతి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండపాల నిర్వాహకులు ఆయనను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మోతీరాం తండా మాజీ సర్పంచ్ బిచునాయక్, దాసరి సద్గురు, గురు బాలరాజు, మల్లేష్, రాజు, గురువయ్య, రాళ్ల బండి సుగ్రీవచారి పాల్గొన్నారు.



## ఇల్లాలి ఆరోగ్యం ఇంటికి వెలుగు



**ప్రజాపక్షం/గుండాల:** ఇల్లాలి ఆరోగ్యం ఇంటికి వెలుగు అని ఇల్లాలు ఆరోగ్యంగా ఉంటేనే ఇంట్లోని వారందరూ ఆరోగ్యంగా ఉంటారని ఐసిడిఎస్ మోత్కూర్ ప్రాజెక్టు సూపర్‌వైజర్ యాక్‌పాషా బేగం అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో మండల సమాఖ్య సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. సెప్టెంబర్ మాసంలో అన్ని రకాల కూరగాయల పంటలు, వివిధ రకాల పండ్లు చేతికి వచ్చే సమయం అని కూరగాయలను అధిక మోతాదులో తీసుకోవాడం వలన అందులో అధిక మొత్తంలో విటమిన్లు లభిస్తాయని, ముఖ్యంగా గర్భిణిలు, బాలింతలు ఆకు కూరలు, కూరగాయలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపిఎం అంజయ్య, సిసిలు భాస్కర్, కొమరయ్య, బాలనారాయణ, గీత, మండల సమాఖ్య అధ్యక్షురాలు సంతోష, ఉపాధ్యక్షురాలు యాదమ్మ, సహాయ కార్యదర్శి స్వప్న, కోషాధికారి మాధవి, అంగన్‌వాడీ టీచర్లు సునిత, రాణి, లక్ష్మీ పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిపై కేసు నమోదు



**ప్రజాపక్షం/అడ్డగూడూరు** : మండల పరిధిలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను , రెండు ట్రాక్టర్లను పట్టివేత వివరాల్లోకి వెళితే చిర్రగూడూరు గ్రామానికి చెందిన పర్రెపాటి విష్ణు తండ్రి నరసింహ , ముదురబోయిన అజయ్ తండ్రి నాగమల్లు అను వ్యక్తులు అడ్డగూడూరు మండల పరిధిలో ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా తన యొక్క ట్రాక్టర్ నందు బిక్కేరు వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా సమాచారం మేరకు ఎస్సై నాగరాజు అచ్చటకు వెళ్లి వారిని మరియు ట్రాక్టర్స్‌ను పట్టుబడి చేసి అట్టి వ్యక్తులపై కేసు నమోదు చేసి ట్రాక్టర్స్‌ను సీజ్ చేయడం జరిగింది.

**అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్**

**ప్రజాపక్షం/డిండి:** ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా గురువారం ఉదయం ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌న్ నమ్మదగిన సమాచారం మేరకు పట్టుకొని కేసు నమోదు చేసినట్లు డిండి ఎస్ఐ రాజు తెలిపారు. డిండిలో ఉదయం పెట్రోలింగ్ చేస్తుండగా అక్రమంగా టిఎస్ 32 టి 7890, ట్రాలీ టిఎస్32టి 7891ట్రాక్టర్ దేవరకొండ మండలం చింతబావి గ్రామ వాసి డ్రైవర్ నోముల సైదులుపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాజు తెలిపారు.

## స్వచ్ఛదనం - పచ్చదనం ప్రభుత్వ లక్ష్యం



**ప్రజాపక్షం/దేవరకొండ:** స్వచ్ఛదనం పచ్చదనం ప్రభుత్వ లక్ష్యం అని ఈ కార్యక్రమంతో పల్లెలు, పట్టణాల్లో మొక్కల పెంపకం, పారిశుద్యం, పరిసరాలు పక్కాగా నిర్వహించడం జరుగుతుందని ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ అన్నారు. గురువారం పట్టణంలోని 15వ వార్డులో వయో వృద్దుల వసతి గృహం ఆవరణంలో మునిసిపల్ కార్మికులు, పార్టీ శ్రేణులతో కలిసి స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. అనంతరం ఎంఎల్‌ఏ క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని ఆయా మండలాలకు సంబంధించిన కళ్యాణలక్ష్మీ లబ్ధిదారులకు ఎంఎల్‌ఏ బాలునాయక్ చెక్కులను పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, నల్గొండ పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్‌ఖాన్, తహశీల్దార్,పట్టణ అధ్యక్షులు యూనుస్, వైస్ చైర్మన్ రహత్‌అలి, వెంకటేశ్వర్లు, వెంకటేష్‌గౌడ్, కొర్ర రాంసింగ్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 21 వరకు అభ్యంతరాలు స్వీకరణ

**ప్రజాపక్షం /నార్కట్ పల్లి** : రాష్ట్ర ఎన్నికల అధికారి ఆదేశాల ప్రకారం విడుదల చేసిన ఓటర్ల ముసాయిదా జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 21 వరకు తెలియజేయాలని మండల అభివృద్ధి అధికారి సుధాకర్ పేర్కొన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 జనవరి 1 వరకు 18 సంవత్సరాలు నిండి దరఖాస్తు చేసుకున్నవారితో ఈ జాబితాను తయారు చేసినట్లు వివరించారు. ఈ సమావేశంలో మాజీ జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, కొత్త నర్సింహా,మల్గా బాలకృష్ణ, బిజెపి శ్రేణులు కోర్వి శంకర్, గణేష్, శ్రవణ్, సిపిఐ శ్రేణులు వెంపటి శ్రీనివాస్, శంకరయ్య, చింతపల్లి బయ్యన్న,గణేష్ పాల్గొన్నారు.





**ప్రజాపక్షం/గుండాల:** గ్రామ పంచాయతీలలో వార్డుల వారిగా డ్రాఫ్ట్ ఓటర్ జాబితాను రూపొందించి, గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రదర్శించిన జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని ఇంచార్జి ఎంపిఓ ధనుంజయ్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మండలాల డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు జరగవచ్చని, తద్వారా ఓటర్ల వివరాల్లో మార్పులు, చేర్పులు ఉంటే చేయవచ్చని తెలిపారు. గత ఎన్నికల వలే గ్రామ పంచాయతీ ఎన్నికలలో కూడా వివిధ పార్టీల ప్రతినిధులు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఓటర్ల జాబితాలో ఏవైన తప్పులు ఉంటే తేది 14/09/2024 నుండి 21/09/2024 వరకు అభ్యంతరాలను లేఖ ద్వారా సంబంధిత ఎంపిడివో లేదా, గ్రామ పంచాయతీ కార్యదర్శికి గాని తెలపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు రాంరెడ్డి, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మల్లేషం, సిపిఐ మండల సెక్రటరీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




## వికసిత భారత సాధనకు స్వచ్ఛ భారతమే ముఖ్య సోపానం

**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్:** భారత ఆహార సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 17 నుండి అక్టోబర్ 2 వ తేదీ వరకు జరుగనున్న స్వచ్ఛతయే సేవ కార్యక్రమంలో భాగంగా సంస్థ ఉద్యోగులు గురువారం రామగిరిలోని ఆ సంస్థ జిల్లా కార్యాలయం నుండి ఉద్యోగులు క్లాక్ టవర్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించి జాతీయ గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అ సంస్థ ఏజిఎం డా. రాఘవేంద్ర సింగ్ పాల్గొని మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కలల స్వప్నమైన వికసిత భారత సాధనకు స్వచ్ఛ భారతమే ముఖ్య సోపానమని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అధికారులు కె ఎన్ కె ప్రసాద్, రఘుపతి, బిల్ల శ్రీనివాసరావు, కె కె షా, జయ కుమార్, పట్నాయక్, సుకుమార్, సెక్షన్ ఉద్యోగులు సతీష్ రెడ్డి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పత్య నాయక్‌కు నివాళులు



**ప్రజాపక్షం/చందంపేట:** మండల పరిధిలోని హంక్య తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేతావత్ పత్య నాయక్ మరణించడంతో విషయం తెలుసుకొని పత్య స్వగ్రామానికి వెళ్ళి ఆయన పార్థివ దేహానికి నివాళులర్పించిన దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు

**ప్రజాపక్షం/అడ్డగూడూరు** : ప్రతి రైతుకు రూ.2 లక్షల రుణమాఫీని చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసే ఉద్దేశంతో గురువారం ప్రజాభవన్ ముట్టడికి వెళ్తున్న బిఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. అనంతరం మాజీ యంపిటీసి పూలపెల్లి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో ఉన్న ప్రతి రైతు కుటుంబానికి రూ.2 లక్షల రుణమాఫీ వెంటనే చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ బిసి సెల్ మండల అధ్యక్షులు కదారి సైదులు, పట్టణ శాఖ అధ్యక్షులు నాగులపెల్లి దేవగిరి, బిఆర్ఎస్ మండల యువ నాయకులు పరమేష్ గూడెపు, ప్రధాన కార్యదర్శి గజ్జెల్లి రవి పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/దేవరకొండ:** దేవరకొండ పోచంపల్లి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఏటిఎం సెక్యూరిటి గార్డుగా పనిచేసిన గడ్డం యాదయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. మనావతా ధృక్పదంతో మృతుడు యాదయ్య కుటుంబానికి బ్యాంక్ చైర్మన్ తడక రమేష్, వైస్ చైర్మన్ భారత రాజేంద్ర ప్రసాద్, సిఈవో సీతా శ్రీనివాస్, వివిధ శాఖ మేనేజర్లు, పాలక వర్గ సభ్యులు రూ. 77వేల ఆర్థిక సహాయం అందజేశారు.

## అక్రమ అరెస్టులు సరికాదు

**ప్రజాపక్షం/వేములపల్లి:** ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని గురువారం హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద ఏర్పాటు చేసిన ధర్నాను అడ్డుకునేందుకు గురువారం బిజెపి నాయకులను అక్రమంగా అరెస్టు చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెదమాం వెంకన్న, జవ్వాజి సత్యనారాయణ, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కర్ర దామోదర్ రెడ్డి, మండల అధికార ప్రతినిధి బడుగుల భాగ్యరాజు, తదితరులు పాల్గొన్నారు.